# ఆర్ఎంపీ, పీఎంపీలు నాణ్యమైన వైద్యసేవలు అందించాలి

**• ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**


మఠంపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

మఠంపల్లి, అక్టోబర్ 22 : ఆర్ఎంపీ, పీఎంపీలు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సూచించారు. మఠంపల్లిలో గల లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన ఆర్ఎంపీ, పీఎంపీ సంఘాల, రూరల్ గ్రామాల ఆర్ఎంపీల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ వైద్యరంగానికి పెద్దపీట వేశారన్నారు. కరోనా కష్టకాలంలో ఆర్ఎంపీలు గ్రామ స్థాయిలో ఎన్నో వైద్య సహాయాలు అందించారన్నారు. మండల కేంద్రాల్లో అసోసియేషన్ బిల్డింగుల నిర్మాణానికి స్థలాలు ఇప్పిస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు జాల తిరపయ్య, శంషుద్దీన్, ప్రధాన కార్యదర్శి జి.రామారావు, ముఖ్య సలహాదారు పీవీబీ చారి, ఉపాధ్యక్షుడు ప్రకాశ్, వెంకటేశ్వర్లు, బుజ్జా, కొండలు పాల్గొన్నారు.

### ప్రమాద బీమా చెక్కు అందజేత

మఠంపల్లి : మండలానికి చెందిన సత్తారపు వీరయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా బీఆర్ఎస్ బీమా కింద మంజూరైన రూ.2లక్షల చెక్కును బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆదివారం అందించారు. అనంతరం మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలోని ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. అభివృద్ధితో పాటు ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామన్నారు. పార్టీ తరఫున ప్రమాద బీమా చెక్కు అందించడంపై వీరయ్య కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి, గుండా బ్రహ్మారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, నవీన్‌నాయక్, కోలాహలం కృష్ణంరాజు పాల్గొన్నారు.

### దసరా పండుగను ఘనం జరుపుకోవాలి

హుజూర్‌నగర్ : దసరా పండుగను నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సూచించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని కనకదుర్గ ఆలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన సతీమణితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, పట్టణాధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి, కౌన్సిలర్లు గురవయ్య, ఫణికుమారి పాల్గొన్నారు.

# మట్టపల్లిలో శాస్త్రోక్తంగా నిత్య కల్యాణం


కల్యాణతంతు జరిపిస్తున్న అర్చకులు

మఠంపల్లి, అక్టోబర్ 22 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రంలో నిత్య కల్యాణాన్ని అర్చకులు ఆదివారం శాస్త్రోక్తంగా జరిపించారు. ముందుగా స్వామి, అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి విజయ్‌కుమార్, ఈఓ నవీన్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## మట్టపల్లిలో రూ.4లక్షలు పట్టివేత

మఠంపల్లి, అక్టోబర్ 22 : మండలంలోని మట్టపల్లి చెక్‌పోస్టు వద్ద తనిఖీలో ఏపీ రాష్ట్రం పిడుగురాళ్ల నుంచి మఠంపల్లి వైపు ద్విచక్రవాహనంపై రూ.4లక్షలు తీసుకెళ్తూ పట్టుబడినట్లు ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ రాష్ట్రానికి చెందిన మాచవరం మండలం మోర్జంపాడుకు చెందిన మన్నెంపల్లి వెంకటరమణ బైక్‌పై నగదు తరలిస్తూ పట్టుబడినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ నేపథ్యంలో రూ.50వేలకు మించి నగదు రవాణా చేయకూడదన్నారు. పట్టుబడిన నగదును సీజ్ చేసినట్లు తెలిపారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.


పాలకవీడు : ఎల్లాపురం గ్రామంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు


మేళ్లచెర్వులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


పాలకవీడు : మూసీఒడ్డుసింగారం గ్రామంలో

## వెళ్లి రావమ్మా గౌరమ్మ

దేవీ నవరాత్రోత్సవాల్లో భాగంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలు సద్దుల బతుకమ్మతో ఆదివారం ముగిసాయి. ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలు ఆడి పాడి చెరువుల్లో నిమజ్జనం చేశారు. గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.


నేరేడుచర్ల : దుర్గామాత అవతారంలో బాలికలు


గరిడేపల్లి : కట్టవారిగూడెంలో బతుకమ్మలు తెస్తున్న మహిళలు


పాలకవీడు : గుడుగుంట్లపాలెం గ్రామంలో..


గరిడేపల్లి : పొనుగోడులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


గరిడేపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


గరిడేపల్లిలో దుర్గాదేవీ అలంకారంలో అమ్మవారు


మేళ్లచెర్వు : మహంకాళి అలంకారంలో


నేరేడుచర్ల విజయదుర్గ ఆలయంలో


గరిడేపల్లి : గడ్డిపల్లిలో బతుకమ్మను తీసుకొస్తున్న యువతులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**WANTED**
★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**PLOT FOR SALE**
★ Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059
మిర్యాలగూడ : 9182777059